విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 23 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

సంతృప్తికర పరిష్కారం చూపాలి: జేసి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీలను స్వీకరించారు. జెసితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జెసి అధికారులను ఆదేశిస్తూ ప్రజల విన్నపాలకు సకాలంలో సంతృప్తికరమైన పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఓబులమ్మ, ఎస్డీసి వెంకటపతి, డ్వామా పీడీ అదిశేషారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరం పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి: పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను వంద శాతం పరిష్కరించాలన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు. సదరు సమస్యలన్నింటిని నిర్ణీత గడువుగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జాయింట్ కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, జిఎస్‌డబ్ల్యూఎస్ లక్ష్మీపతి అధికారులు పాల్గొన్నారు.

ఎన్ని రోజులీ నిరీక్షణ?

- ఎంపీటీసీ, జెడ్పిటిసి సభ్యులకు అందని వేతనం
- ఉమ్మడి జిల్లాలో రూ.6కోట్లకు పైగా బకాయిలు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల

వివరాలు..
జెడ్పిటిసిలు-50మంది
ఎంపీపీలు-50మంది
ఎంపీటీసీలు-554మంది
కోఆప్షన్‌లు-50మంది

ఎంపీటీసీ, జెడ్పిటిసి సభ్యులు 26మాసాలుగా గౌరవ వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గ సభ్యులకు రూ.6.27కోట్ల మేర వేతన బకాయిలు రావాల్సి ఉంది. కూటమి ప్రభుత్వమైన.. స్పందించి నిధులు మంజూరు చేయాలని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 50మంది జెడ్పిటిసి సభ్యులు, 50మంది ఎంపీపీలు, 50మంది కోఆప్షన్ సభ్యులు, 554మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. వీరిలో ఎంపీటీసీ, మండల కో-ఆప్షన్ సభ్యులకు ఒక్కొక్కరికి నెలకు రూ.3వేలు, జెడ్పిటిసి, ఎంపీపీలకు రూ.6వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తారు. అయితే వైకాపా ప్రభుత్వ హయాంలో 2023 జూన్ మాసం వరకు వేతనాలు చెల్లించారు. అప్పటినుంచి చెల్లించలేదు. దీంతో అప్పటి నుంచి ఇప్పటివరకు 26 నెలలకు ఎంపీటీసీ, కో-ఆప్షన్ సభ్యులకు రూ.4.71కోట్లు, ఎంపీపీ, జెడ్పిటిసి సభ్యులకు రూ. 1.56కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. వేతన బకాయిలపై ప్రభుత్వానికి నివేదించామని త్వరలోనే నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

రాయచోటి సబ్ జైలు విజిట్

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను విజిట్ చేయడం జరిగింది. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

..మిగతా 2లో

ఒకప్పుడు వంశం కోసం మగసంతానమే కావాలన్నారు.. వంశాంకురం ఉంటే చాలు అదే పదివేలన్నారు.. కడుపులో ఆడబిడ్డ అని తెలియగానే భ్రూణ హత్యలకు కూడా పాల్పడ్డారు.. ఈ అనాలోచిత నిర్ణయం నేటి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.. సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ఆపై స్థాయి ఉద్యోగుల వైపే పెళ్లి కుమార్తె తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు.. ఇక సాదాసీదా చిరు ఉద్యోగులు, వ్యవసాయం చేసుకునే వారి పరిస్థితి దారుణంగా తయారయింది.. పిల్లనిచ్చే దిక్కు దివానం లేకుండా పోయింది.. ఎంతో ఎంతోమంది పెళ్లి గాని ప్రసాదులుగా మిగిలిపోయారు.. ఇదంతా స్వయంకృతాపరాధమే.. సమాజం సమతుల్యం కోసం కుమార్తె, కుమారుడు అనే తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచుకోవడం తప్పనిసరి. లేకుంటే "పెళ్లికూతురి కొరత" అనే వింత వాస్తవం మరింత భయంకర సమస్యగా, భవిష్యత్‌కు సవాల్‌గా మారే ప్రమాదం ఉంది.

స్వయంకృతాపరాధం

- పురుషులందు పెళ్లికుమరులు ఏరీ..
- వధువు కోసం వరుడి అన్వేషణ
- సాఫ్ట్‌వేర్, ఆపై స్థాయి ఉద్యోగుల వైపే మొగ్గు
- భవిష్యత్‌కు సవాల్‌గా మారిన పెళ్లి

విశాలాంధ్ర-పులివెందుల

పురుషులందు పుణ్యపురుషులు వేరయా అనే మాట ఒకప్పుడు ప్రాచుర్యంలో ఉండేది. కానీ నేటి పరిస్థితి "పురుషులందు పెళ్లి కొడుకులు వేరయా" అనిపించేలా మారింది. దాదాపు పదేళ్ల క్రితం వరకు వంశం కొనసాగాలనే ఆలోచనతో చాలా మంది మగ బిడ్డకే ప్రాధాన్యం ఇచ్చేవారు. మగ శిశువు పుట్టకపోతే భ్రూణహత్యలకు పాల్పడిన దారుణ ఘటనలు అప్పట్లో తరచుగా వినిపించేవి. ఈ దుష్ప్రభావం క్రమంగా సమాజంపై తీవ్రంగా పడింది. వివిధ స్వచ్ఛంద సంస్థల తాజా సర్వే ప్రకారం, వెయ్యి మంది పురుషులకు కేవలం తొమ్మిది వందల మంది మహిళలే ఉన్నారని భయంకర గణాంకాలు చెబుతున్నాయి. ఈ అసమానత వల్ల పెళ్లికూతుళ్ల కొరత అనూహ్య స్థాయిలో పెరిగింది. ఒకప్పుడు వరుడు కోసం కుటుంబాలు ఆత్రుతగా వెతికేవి. కానీ ఇప్పుడు వరుడికి సరిపడే వధువు దొరకక వివాహాలు ఆగిపోతున్నాయి. పట్టణాల నుండి గ్రామాల వరకు పరిస్థితి ఒక్కటే. ఇంజనీర్లు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, మంచి స్థాయిలో ఉన్న యువకులు

..మిగతా 2లో

బాధితులకు సత్వర న్యాయం అందించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించడం అన్నది పోలీస్ వ్యవస్థలో అత్యంత ప్రధానమైన బాధ్యత అని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అర్జీదారులు జిల్లా కేంద్రానికి రాలేనివారు తమ సమీప పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయంలో అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. నడవలేని స్థితిలో ఉన్న బాధితులను చూసి ఎస్పీ స్వయంగా వారివద్దకే వెళ్లి పిర్యాదులు స్వీకరించారు. ప్రజలు ఎలాంటి సమస్య అయినా భయపడకుండా పోలీసుల వద్దకు రావాలని ఎస్పీ సూచించారు.

క్లుప్తంగా

తిథి భోజనం ఏర్పాటు అభినందనీయం: ఎంఈఓ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని విక్రమాదిత్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చెయ్యడం అభినందనీయమని మండల విద్యాధికారి పిల్లి నాగరాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో పిల్లలకు ఉచితంగా విద్యనందించడంతో పాటు తిథి బోజనాలను ఏర్పాటు చెయ్యడం ప్రశంశనీయమన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో విద్యార్థులకు సేవాలందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం దాతలు డా.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చెయ్యడంలో ఎప్పుడూ తనవంతు సహాయ సహకారాలు వుంటాయని హామీ ఇచ్చారు. నిర్వాహకులు చలపతి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు ఆహ్వానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కన్యకాపరమేశ్వరి దేవీ శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం మాజీ జిల్లా అధ్యక్షులు మేడా వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు కలువా మురళీధర్, కమిటి మెంబరు మైలపల్లి శివశంకర్ తదితరులు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోనేటి అమర్ నాథ్‌కు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఆర్ నాగిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. తప్పని సరిగా వచ్చి అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు.

స్వయంకృతాపరాధం

మొదటి పేజీ తరువాయి

కూడా పెళ్లి కూతురిని వెతకడానికి సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అయితే వధువుల కొరత కారణంగా పలు వివాహాలు నిలిచిపోతున్నాయి. నేటి పరిస్థితి సమాజానికి గంభీర హెచ్చరికలా నిలుస్తోంది. ఒకప్పుడు భ్రూణహత్యల ద్వారా నిర్లక్ష్యం చేసిన ఆడబిడ్డ విలువను ఇప్పుడు సమాజం చేదుగా అనుభవిస్తోంది. ఇప్పటికైనా సమాజం మేల్కొనాలని మేధావులు సూచిస్తున్నారు.

రాయచోటి సబ్ జైలు విజిట్

మొదటి పేజీ తరువాయి

ఉచిత న్యాయ సహాయంను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సబ్ జైలు సూపరింటెంట్, ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.

దీక్షా బంధన అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి మాత

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు సోమవారం దీక్షా బంధన అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆధ్వర్యంలో పంచామృతాబిషేకం, చండీ పారాయణం, నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఉదయదారులుగా ఎంబలూరు నరసింహ ప్రసాద్ దంపతులు, మాకం వెంకట కుమార్ దంపతులు, రజం రామకృష్ణయ్య దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 2 వ రోజు మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి పార్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్ తెలిపారు.

23న కీర్తి పురస్కారం అందుకోనున్న లోకనాథం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ చేసి 60 సంవత్సరాల తర్వాత పద్యం పై మక్కువ పెంచుకొని గర్భ, బంధ కవిత్వాలను రాస్తున్న' విద్యాతపస్వి' మామిళ్ళ వెంకట రంగయ్య లోకనాథం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు వారు ప్రతిష్టాత్మకంగా ఇచ్చే 'కీర్తి' పురస్కారాన్ని సెప్టెంబర్ 23వ తేదీ హైదరాబాదులో స్వీకరించడం అభినందనీయమని, ఇది మన జిల్లాకు గర్వకారణమని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఎం.వి.లోకనాథం కీర్తి పురస్కారం అందుకుంటున్న సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం, సనాతన ధర్మ సామూహిక ప్రార్థనా దేవాలయాల సంస్థ (వ్యవస్థాపకులు, ఉపాధ్యక్షులు కాల్వ సోమ కళానాథరెడ్డి) సంయుక్త ఆధ్వర్యంలో సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జీవి సాయి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, కోడూరు సుమన శ్రీ,సనాతన ధర్మ సామూహిక ప్రార్థనా దేవాలయాల సంస్థ వైస్ చైర్మన్ పసుపులేటి శంకర్, దిలీప్ కుమార్ జైన్, గొరిగ వెంకటేశ్వర్లు, ఈశ్వర రెడ్డి,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య అధికారులు.. సమ్మెకు సన్నద్ధం

- జిల్లా అధికారులకు వారి డిమాండ్ల అందజేత

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: రాష్ట్ర ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ వైద్య అధికారుల అసోసియేషన్, ఏపీపీహెచ్ సిడిఏ, వారి తరఫున వారి డిమాండ్లపై జిల్లా జిల్లా కలెక్టర్ దృష్టికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లి వారి సమ్మె పై వారి డిమాండ్స్ పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమం ఉద్దేశించి ప్రధానడిమాండ్స్ ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరుద్దరించడం టైం బౌండ్ ప్రమోషన్లను అమలు చేయాలి 3) గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50% పేట్రైబర్‌ఆలవెన్స్ మంజూరు చేయాలి 4)నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలి 5) చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రాం కింద వైద్యులకు 5000 అలవెన్స్ ఇవ్వాలి 6)నేటివిటీ అండ్‌అర్బన్ ఎలిజిబిలిటి సమస్యలను పరిష్కరించాలి అదనంగా తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలు పీహెచ్‌సి వైద్య అధికారులకు ఖచ్చితమైన పనిగంటలు స్థిరమైన వారాంతపు సెలవులు ఇవ్వాలి, వైద్యుల జాబ్ చార్జ్ ఇవ్వాలి, విషపూరిత మైన ఎక్స్ ఎక్సెస్ వాతావరణం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి అనధికారి వ్యక్తులకు ఉదా,నాన్ మెడికల్ శాఖ కు సంబంధం లేనివారు పిహెచ్‌సిలను విచ్చలవిడిగా ఇన్స్పెక్ట్ చేయకుండా స్పష్ట మైన మార్గదర్శ కాలు ఇవ్వాలి, తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా పీహెచ్‌సి లను మేము నడిపిస్తున్న కట్టిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలి, దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్స్ ఎన్ని సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఇంతవరకు పరిష్కారం కాలేదు దీంతో మేము నిరసన కుదిరాక తప్పని పరిస్థితుల్లో ఏర్పడింది అని తెలిపారు ప్రజలందరూ మా నిరసన ప్రజలపై కాదు ప్రభుత్వం నిర్లక్ష్యంగా పై మాత్రం అని గమనించాలి కరోనా వంటి అత్య పరిస్థితుల కూడా మేము ప్రజా సేవలో వెనుకడుగువేయ లేదు అయినప్పటికీ మా న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం మరుగునపరుస్తూనే ఉంది, అందువల్ల ఇక మాకు మిగిలింది సమ్మె ద్వారానే మాగళం వినిపించడం తక్షణమే చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించకపోతే ఈ గురువారం సమ్మె కార్యాచరణ ప్రకటించినిరవదిక సమ్మె కు దిగుతాంఅని తెలిపారు. వైద్య సేవలో అంతరాయంకలగడంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది ఏపీ పిహెచ్‌సిడిఏ వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల దర్భ చాప, తాడు ఊరేగింపు

విశాలాంధ్ర-తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణానికి ఉపయోగించే దర్భ చాప, తాడును టీటీడీ అటవీ విభాగం కార్యాలయం నుండి సోమవారం డిఎఫ్‌వో ఫణికుమార్ నాయుడు, సిబ్బంది ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం శ్రీవారి ఆలయం రంగనాయకుల మండపంలోని శేషవాహనంపై దర్భతో తయారుచేసిన చాప, తాడును ఉంచారు. ఈ నెల 24వ తేదీన సాయంత్రం 5.43 నుండి 6.15 గంటల వరకు మీనలగ్నంలో నిర్వహించే ధ్వజారోహణంలో వీటిని ఉపయోగిస్తారు.

ధ్వజారోహణానికి దర్భ చాప, తాడు కీలకం

బ్రహ్మోత్సవాల ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. రుత్వికులు వేద మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టీటీడీ అటవీ శాఖ 10 రోజుల ముందునుంచే కసరత్తు చేస్తుంది. దర్భలో శివ దర్భ, విష్ణు దర్భ అనే రెండు రకాలు ఉండగా, తిరుమలలో విష్ణు దర్భను ఉపయోగిస్తారు. ఇందుకోసం ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలో విష్ణుదర్భను టీటీడీ అటవీ సిబ్బంది సేకరించారు. దీన్ని తిరుమలకు తెచ్చి తక్కువ ఎండలో వారం రోజులు ఎండబెట్టి బాగా శుభ్రపరచి, చాప, తాడు తయారు చేశారు. అటవీశాఖ సిబ్బంది 22 అడుగుల పొడవు, ఏడున్నర అడుగుల వెడల్పుతో 60 కిలోల బరువైన దర్భ చాప, 255 మీటర్ల పొడవైన 106 కిలోల తాడు సిద్ధం చేశారు.

దర్భ వైశిష్ట్యం

దర్భ(కుశగడ్డి) వేదోక్త శాస్త్రాలలో అత్యంత పవిత్రమైనదిగా పేర్కొనబడింది. ఋగ్వేదం "కుశాః పవిత్రా భవతు" అని

దర్భను శుద్ధికరమైనదిగా చెప్పగా, యజుర్వేదంలో దర్భాసనంపై కూర్చొని చేసే ఉపాసన శ్రేష్ఠఫలితాలను ఇస్తుందని పేర్కొంది. శాస్త్రీయంగా చూసినా ఇందులో సిలికా అధికంగా ఉండటంతో వాతావరణ శుద్ధి,

సూక్ష్మక్రిముల నిర్మూలన జరుగుతుంది. కాబట్టి వేదోక్త కర్మల్లో దర్భ వినియోగం, దైవిక వరమని భావించబడుతుంది.

చెరువులను పునరుద్ధరించాలని వినతి

విశాలాంధ్ర-సుండుపల్లె: భారీ వర్షాలకు దెబ్బ తిన్న చెరువుల ను పునరుద్ధరించాలని మండలంలోని రాచంవాండ్లపల్లి వాసులు కలెక్టర్‌కు విన్నవించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. బైరాన్ చెరువు, పెదనేని కాలువ పంచాయతీలోని చెరుకువాండ్లపల్లి సమీపంలోని అయ్యవారి చెరువుల మొరవలు తెగిపోయినట్లు వివరించారు. దీంతో భారీ నష్టం వాటిల్లిందని ఆవేదనను తెలియజేశారు. తెగిన చెరువులను పునరుద్ధరించాలని విజ్ఞప్తించారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా వైద్య విద్యను (పిపిపి) పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకుందని ఈ నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విలువైన ప్రజాధనాన్ని ప్రైవేట్ వారికి అతి చౌకగా కట్టబెట్టే పిపిపి విధానం వైద్యరంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడంలో భాగమని విమర్శించారు. వైద్య సేవల్లో ఇప్పటికే తీవ్రమైన కొరతతో సతమతమవుతున్న రాష్ట్రానికి వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చర్య అసమానతలను మరింత పెంచుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, వేణు గోపాల్ రెడ్డి, ముబారక్, బత్తల వెంకటరమణ, నర్సింహులు, తిరుమల, దేవా పాల్గొన్నారు.

న్యూస్ రీల్

డ్రైవర్లకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: ఎన్నికలప్పుడు డ్రైవర్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రమణ, వెంకటరమణ, మనోహర్, ఓబులేసు, రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వ కృషి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపిపి వీరనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలుగురాళ్లపల్లెలో డిప్యూటీ డీఎంహెచ్వో మల్లేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపిపీతో పాటు టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సర్పంచ్ మార్తమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య అధికారులు సర్జన్, కృష్ణ దేవరాయలు, సుధా, రాజేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్.. మహిళలకు వరం

విశాలాంధ్ర-కలికిరి: 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్' మహిళలకు వరం లాంటిదని ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుంధతి అన్నారు. సోమవారం వైద్యారోగ్య కేంద్రం వద్ద ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలందించారు. కార్యక్రమంలో సీహెచ్వో శాంతి, సిబ్బంది అరుంధతి, సుధాకర్, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు నిర్ణయంపై న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: వివిధ కారణాలతో చనిపోతున్న న్యాయవాదులకు సంతాపాన్ని తెలిపే సంస్కృతిని హైకోర్టు రద్దు చేయడం పట్ల న్యాయవాదులు నిరసన తెలిపారు. సోమవారం కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డిబాషా మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ కారణాలతో చనిపోయిన న్యాయవాదులకు సంవత్సరంలో ఏదో ఒక రోజున ఉ.10:30గం. కోర్టుకు హాజరు కాగానే న్యాయవాదులందరూ, న్యాయమూర్తులతో కలిసి చనిపోయిన న్యాయవాదులకు సంతాపాన్ని తెలియజేసే సంస్కృతి ఎప్పటినుంచో వస్తున్నదని అయితే దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర హైకోర్టు ఈ కార్యక్రమాన్ని రద్దు చేసిందని అన్నారు. సరైన ఆలోచన కాదని హైకోర్టు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు ఈశ్వర్, ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిపిపిలో జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్‌టిపిపి) ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టిన సంగతి విధితమే. ఈ నేపధ్యంలో సెంట్రల్ జేఏసీ పిలుపు మేరకు సోమవారం రీజనల్ జేఏసీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. తొలుత ఉద్యమకారులు వివి రెడ్డి, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పరిశ్రమ ప్రధాన ద్వారం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిశ్రమ ఎస్ఇ సోమశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ర్యాలీలో జేఏసీలోని సభ్యులందరూ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే

- కడపలో విద్యుత్ ఉద్యోగుల భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కడప రూరల్: విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సిందేనని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. తొలుతగా కడపలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టి నినాదాలతో హోరెత్తించారు. కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్‌లను అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో బండి రామలింగారెడ్డి, జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్, బర్నబాస్ జిల్లా చైర్మన్, చలపతి జేఏసీ జిల్లా కన్వీనర్, బ్రహ్మానందరెడ్డి జెఏసి జిల్లా వైస్ చైర్మన్, పురుషోత్తం,, నాగిరెడ్డి, మురళి, నాగశేషారెడ్డి, నాగరాజు, ఫయాజ్ బేక్, రామకృష్ణ, మూర్తి, యాకోబు పాల్గొన్నారు.

మొదటిసారిగా స్మార్ట్ రేషన్ కార్డులు: చైర్మన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు దక్కిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ వగడాల వరలక్ష్మి కొనియాడారు. సోమవారం మైసూరువారిపల్లిలోని కార్డు దారులకు స్మార్ట్‌రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ తో ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సరైన దిశలో నడిపిస్తోందన్నారు. అభివృద్ధి ఫలాలను అందరికీ అందిస్తుందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నాయకులు పగడాల చంద్రశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఎంబిబిఎస్ ఓరియెంటేషన్

విశాలాంధ్ర-కడప: కడప రిమ్స్ వైద్య కళాశాలలో సోమవారం జరిగిన తొలి ఏడాది ఎంబిబిఎస్ విద్యార్థుల ఓరియెంటేషన్ ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. విద్యార్థులకు వారి విద్యా ప్రయాణం ఎలా ఉండాలి, చదువుపై దృష్టి ఎలా పెట్టాలి, క్యాంపస్ వాతావరణం ఎలా ఉంటుంది వంటి విషయాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం ప్రతి డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ సభ్యులు తమ పరిచయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. వారు తమ సందేశాల్లో విద్యార్థులకు విద్య, నైతిక విలువలు, భవిష్యత్తులో ఒక మంచి వైద్యులుగా ఎలా ఎదగాలి అనే విషయాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ కొత్త ప్రయాణాన్ని ఆరంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెంటల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరాముడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పెంచలయ్య పాల్గొన్నారు.

శకుని లాంటి వ్యక్తులు టిడిపి పార్టీకి నాశనం: నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: శకుని లాంటి వ్యక్తులు పార్టీ నాశనం చేస్తుంటే రక్షించుకోవడం కోసమే పెద్దాయన పుత్తా నర్సింహా రెడ్డిని కలిస్తున్నట్లు పాత కడప టీడీపీ నేత కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికి అసమ్మతి నేతలు బిగ్ షాక్ ఇచ్చారు. భారీ స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం కావడం, అసంతృప్తి తారస్థాయికి చేరిన నేపథ్యంలో పుత్తాను కలిసేందుకు దేవుని కడప నుంచి వాహనాల్లో బయలుదేరారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు చేశారు. ఆది నుంచి టీడీపీ జెండా మోసిన కార్యకర్తలకు ఎమ్మెల్యే తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఇటీవల పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లను తొక్కేస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని రక్షించుకోవడం కోసమే పెద్దాయన పుత్తాను ఆశ్రయిస్తున్నట్లు వెల్లడించారు. మహిళంటే ఎమ్మెల్యే మాధవి రెడ్డికి గౌరవం లేదన్నారు. పార్టీని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేకే ఈ నిర్ణయం తీసుకున్నామంటున్న అసమ్మతి నేతలు చెప్పుకొచ్చారు. శకుని లాంటి వాళ్ళను పార్టీలో చేర్చుకోవడంవల్ల పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కడప కార్పొరేషన్ కైవసం చేసుకోవాలంటే పుత్తా ఫ్యామిలీ సహకారం అవసరమని తెలిపారు. అందుకే కమలాపురం సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డిని కలుస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి పార్టీని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నట్లు వివరించారు.. ఇందుకు వైసీపీ నేతలతో ఒప్పందం చేసుకున్నట్టు ఆరోపించారు. టిడిపి అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళి, టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, టిడిపి నాయకులు శివరాం, జయ శేఖర్, జనార్దన్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు సువర్ణ లత, చిప్పగిరి మీనాక్షి, సుబ్బలక్ష్మి, దేవి, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నిర్వహించిన బంద్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి చంద్ర మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరారు. అలా కాని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్, నగర కార్యదర్శి తేజ, పలు విద్యార్థిసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'యువతా మేలుకో'పై కళాజాత

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వు మేరకు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆదేశానుసారం కడప పోలీస్ కళాజాత బృందం వారు జి.నర్సరామ్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల టౌన్‌లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యువతా మేలుకో అనే శీర్షికన మాదక ద్రవ్యాలు (ముఖ్యంగా గంజాయి)వాటి వాడకం వల్ల కలిగే అనర్థాలు, వాటి నుండి ఎలా బయటపడాలి మొదలగు వాటి గురించి ఒక నాటక రూపంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి కాలేజీలోనూ ఒక ఈగల్ టీంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మత్తు పదార్థాల గురించి సమాచారంను ఈగల్ టీంకు కానీ, పోలీస్ వారికి కానీ తెలియపర్చాలి. ఎవరైనా పోరుమామిళ్లలో మత్తు పదార్థాలు అమ్మినా, మత్తు పదార్థాలు తాగుతున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే పోలీసు వారికి తెలియజేయవలెను. ఇందులో కాలేజ్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం ఓబుళరెడ్డి, పోరుమామిళ్ల సిఐ శ్రీనివాసులు, ఆర్‌వి కొండారెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచంలో ఐదుగురిలో ఒక్కడిగా సయ్యద్ షఫీ ఉల్లా

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పట్టణంలోని నాయక్వైధికి చెందిన సయ్యద్ నసిముల్లా సాహెబ్ కుమారుడు సయ్యద్ షఫి ఉల్లా డాక్టర్ అల్-హెూలో బ్రెయిన్ ట్యూమర్. మైక్రో ఎన్విరాన్ మెంటు ల్యాబ్లో పోస్ట్ డాక్టోరల్ ఫెలో మిచ్గాన్ యూనివర్శిటీలో సైంటిస్టుగా విద్యను అభ్యసిస్తున్నారు. పీఎల్డీ డిఫ్యూజ్ మిడ్లైన్ గ్లియోమాలో ట్రీటుమెంటు రెసిస్టెన్స్ను లక్ష్యంగా చేసుకునే మెకానిజమ్స్' అనే ప్రాజెక్టు కోసం 2025 వాటప్ (డిపీటు డీఐపీజీ ఫౌండేషన్) ఫెలోషిప్ గ్రాంటును అందుకున్నాడు. దీనిని మెంటర్లు డాక్టర్ అల్ హెూలో, డాక్టర్ రహెం తుల్లా (రేడియాలజీ) పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్నపిల్లలకు సంబంధించిన బ్రెయిన్ ట్యూమర్ను ముందుగానే ఎలా పసిగట్టాలి, దానిని ఎలా నివారించాలి. అన్న దానిపై అమెరికాలోని ప్రముఖ రీసెర్చ్ సెంటర్లో ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా కేవలం ఐదు మంది సైంటిస్టులకు మాత్రమే రీసెర్చ్ అవకాశం కల్పిస్తారు. ఇలాంటి అరుదైన అవకాశాన్ని సయ్యద్ షఫీ ఉల్లా సొంతం చేసుకున్నారు. చిన్నగ్రామమైన వాల్మీకిపురం నుంచి అమెరికాలో రీసెర్చ్ సెంటిస్టుగా ఎంపికైన నేపథ్యంలో ఇటు తల్లిదండ్రులు,ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ షఫీఉల్లాను అభినం దిస్తున్నారు.

శ్రీ దీక్ష బంధర అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటిలో దసరా (శరన్నవ) ఉత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం అర్చకులు అమ్మవారిని శ్రీ దీక్ష బంధర అలంకారం గావించారు. ప్రతిభా జూనియర్ కలశాల కరస్పాండెంట్ అరామాటి శివగంగి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆలయాన్ని అలాంకరించారు.

టీటీడీ కళ్యాణ మండపాన్ని వెంటనే ప్రారంభించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో అన్ని విధాలుగా పూర్తయిన టీటీడీ కళ్యాణ మండపాన్ని త్వరగా ప్రారంభించాలని టిటిడి అధికారులకు రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం తులసి రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి వేంపల్లి టిటిడి కళ్యాణ మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పేదలకు, మధ్యతరగతి వారికి అనుకూలంగా ఉండే విధంగా టీటీడీ వారు 20 సంవత్సరాల క్రితం మండల కేంద్రమైన వేంపల్లిలో కళ్యాణమండపాన్ని నిర్మించారన్నారు. కానీ నిర్వహణ సరిగ్గా లేని కారణంగా అది శిథిలావస్థకు చేరుకుంది. ఆ కళ్యాణమంటపాన్ని కూలగొట్టి మళ్లీ రెండు కోట్ల 30 లక్షల రూపాయలతో నూతన కళ్యాణమంటపాన్ని నిర్మించారన్నారు. అది కూడా పూర్తయి సంవత్సరం కావస్తోందని, కానీ ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలే దన్నారు. ఇప్పటికైనా టిటిడి కళ్యాణ మండపాన్ని ప్రారంభించాలని టీటీడీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, బండారు వెంకటేశు, పోతిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవి,చిలేకంపల్లి వెంకట సుబ్బారెడ్డి, శివారెడ్డి, రమణ,చిన్నకోట్ల నాగరాజు, కొత్తూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని వైశ్యాబజార్లో దసరా ఉత్సవాలలో భాగంగా దేవి శరన్నవరాత్రి అలంకార ఉత్సవాలు సోమవారం నుండి అక్టోబర్ 2 వ తేదీ గురువారం వరకు 11 రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ దేవీ నవరాత్రుల ఉత్సవాలకు మండలంలోని ఆలయాలు ముస్తాబవుతున్నాయి. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు.

ఆడ మగ పిల్లల నిష్పత్తి సమానంగా ఉండాలి: డాక్టర్ అనన్య

విశాలాంధ్ర- పులివెందుల: నేటి సమాజంలో ఆడ మగ పిల్లల నిష్పత్తి సమానంగా ఉండాలని స్త్రీవ్యాధి నిపుణురాలు అనన్య తెలిపారు. పట్టణంలో సోమవారం ఓపీసీ, పిఎన్డిటి యాక్ట్పై ఆరోగ్యశాఖ ఉప జిల్లా అధికారి ఖాజామెయిద్దీన్ ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రా ప్రేయట్ అథారిటీ / సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ ఉపజిల్లా వైద్యాధికారి ఆఫీసులో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రతినెల పులివెందల డివిజన్లోని స్కాన్ సెంటర్లను తనిఖీ చేస్తూ డెకాయ్ ఆపరేషన్ ద్వారా అనుమానిత స్కాన్ సెంటర్లను పరిశీలిస్తు న్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్జీవోస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు పాల్గొన్నారు.

వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకొని కొనసాగించాలి

విశాలాంధ్ర -నందలూరు : మండలంలోని సచివాలయం సంబంధించిన వాలంటీర్లను తిరిగి వీధిలోకి తీసుకోవాలని ఈవో పిఆర్డి సునీల్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎంనారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకుని వాలంటీర్లకు ఇస్తామన్న గౌరవ వేతనం రూ.10000 ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్య క్రమంలో వాలంటీర్లు బి సాయి కృష్ణ ,శివకోటి సురేంద్ర, సుబ్రహ్మ ణ్యం రెడ్డి శ్రీకాంత్ సుధీర్ కుమార్, మక్బుద్ భాష, అయూబ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

డీఎస్సీలో రెండు ఉద్యోగాలు పుల్లప్పగారి బాబు ప్రతిభ

విశాలాంధ్ర- పులివెందుల : సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం ఎస్సీ కాలనీకి చెందిన పుల్లప్పగారి బాబు ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో అత్యంత ప్రతిభను కనబరిచి సోషల్ స్కూల్ అసిస్టెంట్ జిల్లా 34వ ర్యాంకు (ఎస్సీ కాస్ట్లో మొదటి ర్యాంకు) టీజీటీ సోషల్ జోన్లో 96వ ర్యాంకు (ఎస్సీ కాస్ట్లో 5వ ర్యాంకు) రెండు ఉద్యోగాలకు అర్హత సాధించారు. సామాజికంగా వెనుకబడిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి చదువు పట్ల ఎంతో క్రమశిక్షణలో ఎదిగి, యోగి ఏమన్న విశ్వవిద్యాలయం కడప నందు పీజీలో పట్టా పొందారు. కడప జిల్లా పరిసరాలలో వివిధ డిగ్రీ, జూనియర్ కాలేజీలలో సోషల్ బోధకుడిగా పనిచేస్తూ ఒక ఆదర్శవంతమైన అధ్యాపకుడిగా పేరు పొందారు. ఉన్నత విద్యావంతుడైన పుల్లప్ప గారి బాబు రెండు పోస్టులకి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తన భార్య స్వప్న తను ప్రిపరేషన్ సమయంలో చదువుకు ఎంతో ప్రోత్సాహం అందించిందన్నారు. తల్లిదండ్రులు కలలను సహకారం జన్మనిచ్చినందుకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

సమిష్టిగా కృషి చేస్తే సత్ఫలితాలు సాధించవచ్చు

డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: కలసి ఉంటే కలదు సుఖం అనే సూక్తిని అనుసరించి సమిష్టిగా కృషి చేస్తే 2026 సంవత్సరంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్ఫలితాలు సాధించవచ్చునని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిఅన్నారు. సోమవారం బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ మంచూరు నివాసంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వాలు సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. కలసి ఉంటే కలదు సుఖం అనే సూక్తిని అనుసరించి తెలుగుదేశం,జనసేన పార్టీలతో కలిసి బిజెపి అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అభివృద్ధి, సంక్షేమాల విషయంలో సమిష్టిగా కృషి చేస్తున్నాయన్నారు. రాష్ట్రం లో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. వేల కోట్లాది రూపాయల నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో బిజెపి, తెలుగుదేశం, జనసేన నేతలు ఏ విధంగా సమిష్టిగా పనిచేస్తున్నారో క్రింది స్థాయిలోనూ ఆ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డిపిలుపునిచ్చారు.

రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో వాసవి అమ్మవారు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సభ్యులు, మహిళా మణులు నూతన అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ ఇంటి దగ్గరికి వెళ్లి ఘనస్వాగతంతో ఆహ్వానించి అమ్మవారి శాలకు తీసుకొచ్చారు. వీరి వెంట మాజీ ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి ముచ్చర్ల వెంకటసుబ్బయ్య మాజీ కమిటీ సభ్యులు మరియు ప్రస్తుత ఆర్యవైశ్య సభ కార్యదర్శి సుంకు సురేష్ కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు యువజన సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య మహిళా మండలి నాయకురాలు పబ్బతి లక్ష్మీదేవి పాల్గొన్నారు. అంకురార్పణ ప్రధాన మండప దేవతారాధన అఖండ దీప స్థాపన లలిత సహస్రనామ కుంకుమార్చన రాజరాజేశ్వరి దేవి వేషాలంకరణ చతుర్వేద స్వస్తి ఆశీర్వచననిర్వహించారు. ఆలయ అర్చకులు రంగసముద్రం మధుసూదన్ శర్మ,జూటూరు నరసింహాశర్మ నిర్వహించారు.

వ్యాక్సిన్ అవినీతి పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో జరిగిన వీధి కుక్కల సర్జరీలు, వ్యాక్సిన్లలో భారీ కుంభకోణాల పై విచారణ బృందంతో విచారణ జరిపించాలనీ వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షులు, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంతుసంక్షేమ మండలి సభ్యులు, మజ్జారి జయరాం సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2025 వరకు కడప నగరపాలక సంస్థలో వీధి కుక్కల సర్జరీలు - వాక్సిన్లలో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలు భారీ కుంభకోణాల దోపిడిపై బాధ్యులను చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకొనుట గురించి కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికను సంప్రదించాలని తెలిపారు..నగరపాలక సంస్థ పాలకవర్గం నగరపాలక సంస్థ కమీషనర్ అసిస్టెంట్ కమీషనర్ నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి (హెల్త్ ఆఫీసర్) శానిటరీ ఇన్స్పెక్టర్లు, కుక్కల టీమ్ సభ్యులు కలిసి వీధి కుక్కల సర్జరీలు, వాక్సిన్లు పేరుతో కోట్ల రూపాయలు ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారు. వేల కుక్కులను చంపి ఈ భారీ కుంభకోణాలకు పాల్పడినవారిపై చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సమగ్ర దర్యాప్తు. జరిపించాలని ఆయన కోరారు.

ఆ స్థలాలను ఎవరు కొనుగోలు చేయవద్దు..వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని బొల్లవరం ప్రాంతంలో ఉన్న మహర్షి విద్యా మందిర్ కు చెందిన స్థలాలను ఎవరు కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేసిన వారికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన స్వగృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ వాస్తావంగా ఆ స్థలం వివాదంలో తనకు గాని తన కుటుంబ సభ్యులకు కానీ ఎలాంటి సంబంధం లేదని గత వైసిపి ప్రభుత్వం లో తానే మహర్షి విద్యా మందిర్ స్థలం ఆక్రమణదారులకు రిజిస్ట్రేషన్ కాకుండా స్థానిక రిజిస్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. ఆ స్థలం వివాదంలో తనపై ఆరోపణలు చేస్తూ టిడిపి నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేయడాన్ని ఆయన అభ్యంతర వ్యక్తం చేశాడు. బొల్లవరంకు చెందిన నరసింహారెడ్డికు సంబంధించిన ఒక ఎకరా 15 సెంట్లు స్థలాన్ని 1978లో మహర్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మహర్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ ఇంటెలిజెన్సీ రిషికేష్ ఉత్తరప్రదేశ్ వారికి ప్రజల సేవార్థం ఉపయోగించాలన్న నిబంధనలతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. అప్పటినుండి సుమారు కొన్ని దశాబ్దాలు పాఠశాల నడిపిన మహర్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ ఇంటెలిజెన్సీ సంస్థ ఇటీవల పాఠశాలను మూసివేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మహర్షి విద్యా మందిర్ స్థలాన్ని కాజేయాలన్న దురుద్దేశంతో 15 కోట్ల విలువ చేసే స్థలాన్ని కొంతమంది రెండు కోట్లకే మహర్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ ఇంటెలిజెన్సీ వారి నుండి రెండు కోట్లకే కొనుగోలు చేశారన్నారు. ఆ స్థలానికి తనకు తన కుటుంబ సభ్యులకు ఇలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఆ స్థలం ప్లాట్లుగా వేసి విక్రయించే క్రమంలో ప్రజలు ఎవరూ మోసపోకుండా ఆ స్థలాన్ని కొనుగోలు చేయవద్దని స్థలం కొనుగోలు చేస్తే నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సహాయ కార్యదర్శి, కౌన్సిలర్ గుర్రం లావణ్య, మండల వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు నల్లదేసి జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్ధనాధీశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర-మదనపల్లె : పట్టణంలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు అమ్మవారు అర్ధనాధీశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అక్టోబర్ 3వ తేది వరకు ఉత్సవాలు జరుగుతాయని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పూనగంటి ఓం ప్రకాష్ తెలిపారు. మంగళవారం గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

బాల త్రిపుర సుందరిగా నల్లవీర గంగాభవాని

విశాలాంధ్ర-వాల్మీకిపురం: దసరా నవరాత్రి ఉత్సవాలు సోమవారంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటిరోజు స్థానిక శ్రీ నల్లవీర గంగా భవాని అమ్మవారు బాలత్రిపుర సుందరి దేవిగా ముస్తాబై భక్తులకు దర్శనమిచ్చారు పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ లక్ష్మికామేశ్వరిదేవి, మండలంలోని చింతపర్తి వాసవీ అమ్మవారు, గండబోయనపల్లెలోని శ్రీ సత్యమ్మతల్లి అమ్మ వార్లు మొదటిరోజు బాలత్రిపురసుందరి దేవిలుగా ముస్తాబై భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

తొలి పూజతో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-పీలేరు :పీలేరుపట్టణంలోనే నెహ్రూ బజారులో వెలసిన ఎంతోమహిమ చరిత్రకలిగినశ్రీకన్యకాపరమేశ్వరిఆలయంలోతొలిపూజతోఅంగరంగవైభవంగాదసరాఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ప్రతిరోజు వేకువ జామున సుప్రభాతంతో పీలేరుప్రజలకు మంచి జరగాలనిఅమ్మ వారికీ ప్రత్యేక అలంకరణ చేసి పూజ అనంతరం ప్రార్థిస్తారు. సోమవారం దేవి నవరాత్రులు సందర్భంగా నెహ్రూ వీధిలో ఉండే దసరా ఉత్సాహమహిళా మండలి సభ్యులు రాణి, మాధవి, ఉష (జయ), కమిటీ నాయకులు బలసా వేణు, సురేష్, మహేష్, విజయ్ లు పాల్గొన్నారు.

అందరూ సుభిక్షంగా ఉండాలి -సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు : రైతులుప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే వైసీపీ అభిమతమని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. ఈ సందర్భంగా పీలేరు మండలం బాలం వారి పల్లి రిజర్వాయర్ వద్ద వార్డు సభ్యులు, పంచాయతీసిబ్బందితో కలిసి ఓవర్ ఫ్లో అవుతున్న బాలంవారిపల్లె రిజర్వాయర్ వద్ద గంగ పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలోవార్డు సభ్యులువిక్టరీ వెంకట రమణ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అభిద్,కాలేషా,సచిన్ ఏ కాలేషా,ఫర్హాష్, పంచాయతీ స్టాఫ్ షాజహాన్ లు పాల్గొన్నారు.

ప్రావిడెంట్ ఫండ్ మిస్సింగ్ క్రెడిట్‌లను జమ చేయాలి

విశాలాంధ్ర-సంబేపల్లె: ఉమ్మడి కడప జిల్లా ఉద్యోగుల ఉపాధ్యాయుల జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ ఆన్లైన్ చేసిన తర్వాత ఆ స్లిప్పులలో జమ కాని నెలలకు సంబంధించిన మిస్సింగ్ క్రెడిట్లను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలకు జమ చేసి వాటిని ఆన్లైన్లో కనిపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు ఏవి రామకృష్ణంరాజు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ కడప కార్యాలయంలో పరిపాలనాధికారి విజయభాస్కర్ రెడ్డిని అన్నమయ్య జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు నల్లమల రామాంజులు, మహమ్మద్ రఫీలతో కలిసి సంబేపల్లె మండల ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలకు జమ కాని డిసెంబర్ 2021, జనవరి 2022లకు సంబంధించిన వివరాలను అందజేసి వెంటనే వాటిని ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలకు జమచేసి, ఆన్లైన్లో కనిపించే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ 2024-2025 సంవత్సరానికి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో పొందు పరచాలన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ దుకాణాల అద్దెలపై జీఎస్టీ 18% విధింపు అన్యాయం

విశాలాంధ్ర-పీలేరు : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో బస్టాండ్ సముదాయములలో ఏర్పాటుచేసిన దుకాణాలపై ప్రతి నెల అద్దెకు తోడు 18 శాతం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూలు చేయ దం అన్యాయమని పీలేరు మండల ఆర్టీసీ బస్టాండ్ అద్దెదారులు, బడుగు బలహీన వర్గాల కన్వీనర్ పసుపులేటి వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాల్లో పేదలు, నిరుద్యోగులు చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించు కుంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రతి టెండర్ దారుడు బస్టాండ్లో దుకాణం అద్దెకు తీసుకునేటప్పుడు దరఖాస్తు ఫీజు, టెండర్ అమౌంట్‌తో పాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీఎస్టీ చెల్లిస్తున్నారు. అయినప్పటికీ నెలనెలా అద్దెపై మళ్లీ 18 శాతం జీఎస్టీ వసూలు చేయడం డబుల్ పన్ను వసూలు చేసినట్లే అవుతుంది. భారంగా మారిందని వెంకటరమణ స్పష్టం చేశారు. ఈ అదనపు భారాన్ని మోయలేరు. ఈ నిర్ణయాన్ని పునరాలోచించి, అద్దెలపై జీఎస్టీని రద్దు చేయాలన్నారు.

ప్రభుత్వ తక్షణమే 35% ఐఆర్‌ను ప్రకటించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే 35% ఐ ఆర్ ప్రకటించాలని ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం. కడప జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలల దాటినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చలేదని, 2003 జూలై నుంచి అమలు చేయాల్సిన 12వ పిఆర్సి ఆలస్యమైనందున 35% ఐ ఆర్ ను ,పెండింగ్లో ఉండే నాలుగు డీఏలను దసరా కానుక ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పక్షపాతం అని చెప్పుకునే ప్రభుత్వం ఉద్యోగుల గురించి, వారి యొక్క ఆర్థిక ప్రయోజనాల గురించి ఎటువంటి ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరం. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేము 57 ద్వారా 2003 డిఎ ఉపాధ్యాయులకు ఉపన పెన్షన్ విధంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంటిఎస్ ఉపాధ్యాయులైన 2008, 1998 ఉపాధ్యాయులను వెంటనే రెగ్యులర్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు జిల్లా గౌరవ అధ్యక్షులు కోఫూరు నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ ప్రి పరేడ్ శిబిరాల ఎంపికలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : వెస్ట్ జోన్ ప్రీ-రిపబ్లిక్ డే క్యాంపులో పాల్గొనేందుకు వాలంటీర్ల ఎంపిక వైవియు-ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో విశ్వ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ జోన్ నుండి విజయవంతమైన అభ్యర్థులు తరువాత న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రాతినిధ్యం వహిస్తారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన ఎంపికలకు అన్నమయ్య, వైయస్సార్ కడప జిల్లా నుండి వంద మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారు. వారికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. విద్యార్థుల ఎత్తు కొలత, పరుగు, కవాతు ప్రదర్శన, సాధారణ జ్ఞానం, సాంస్కృతిక కార్యకలాపాలలో పరీక్షించి మూల్యాంకనం చేశారు. వీరిలో ముగ్గురిని ప్రీ రిపబ్లిక్ డే క్యాంపుకు ఎంపిక చేశారు. ఈ ఎంపికల ప్రక్రియలోఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయ యువజన అధికారి డాక్టర్ సయ్యద్, వైవియూఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రామ్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కె శ్రీనివాసరావు, డాక్టర్ కె.లలిత, డా.ఎస్సీ వెంకటరమణ మార్గదర్శకత్వం వహించారు.

రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణం బ్రాహ్మణ వీధిలోని 13వ నెంబర్ రేషన్ షాపు ఆవరణలో రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ నాయకుల ఫోటోలు ముద్రణ లేకుండా ఏటీఎం తరహాలో ఉండే స్మార్ట్ రేషన్ కార్డులు ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ సభ్యుల ఫోటో మరియు క్యూఆర్ కోడ్ ఉంటుందని, తెలిపారు. సి ఎస్ డి టి సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2025 జూన్ 30 వరకు అప్రూవల్ అయిన రేషన్ కార్డులు పీలేరు మండలంలో 21,009 రేషన్ కార్డులు మంజూరయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామ మూర్తి, పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి షామియాన జయన్న, ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, గుర్రం నరేష్ కుమార్ రెడ్డి, బోడుమల్లి వారి పల్లి సూరి, సీనియర్ నాయకులు జాఫర్, రెడ్డి ముని మైనార్టీ నాయకులు కే జీ ఎన్ రెడ్డి భాష ,షౌకత్, చాన్ బాషా, నౌలాక్, ఖాదర్, ప్రసాద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం నాడు శ్రీ వాసవి మత్స్యకాపరమేశ్వరి (అమ్మవారిశాల) లో అమ్మవారిని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి సతీసమేతంగా పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిశాల ఆలయ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర మరియు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వైసీపీ పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి గారు, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు మార్తల ఓబులరెడ్డి, 28వ వార్డు కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి, నియోజకవర్గ పంచాయితీరాజ్ విభాగం అధ్యక్షులు అన్నపురెడ్డి శేఖర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు ఎద్దుల లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షులు దేసు రామ్మోహన్, సోషల్ మీడియా అధ్యక్షులు మున్వార్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి ఎన్ఎస్ఎస్

విశాలాంధ్ర - నందలూరు : దేశం అభివృద్ధి చెందడానికి ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు అనేక కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తారని ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం అరుంధతివాడలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నందలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి నీలవేణి మాట్లాడుతూ సమాజంలో చైతన్యం తీసుకురావడం డిగ్నిటీ ఆఫ్ లేబర్ ను పాటించడం వంటి లక్షణాలు విద్యార్థులకు అలవడి ఉత్తమ పౌరులుగా రూపు దిద్దుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, పరిసరాలను పరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వసంతరావు, వెంకటేశ్వర్లు, అన్నమాచార్య కళాశాల విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మరణించిన వ్యక్తి బ్రతికున్న వారి క్షేమం కోరి చేసే దానమే నేత్రదానం



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మరణించిన వ్యక్తి బ్రతికున్న వారి క్షేమం కోరి చేసే ఉన్నతమైన దానమే నేత్రదానమని రక్త, నేత్ర, అవయవ, శరీరదాన ప్రోత్సాహకులు పల్లవోలు రమణ పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామానికి చెందిన నల్లగొండు క్రిష్టారెడ్డి (75)అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి నేత్రదానం గురించి వివరించడంతో ఆయన కుటుంబ సభ్యులైన భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, వెంకటశివారెడ్డి, సుదర్శన్, బయపురెడ్డిలు నేత్రదానానికి అంగీకరించినట్లు రమణ తెలిపారు. నేత్రదానం ద్వారా సాటి మనుషుల జీవితాల్లో వెలుగు నింపడం మనందరి సామాజిక బాధ్యత అని,ఆరు నెలల వయస్సు నిండిన చంటి పిల్లల నుంచి వంద ఏళ్ళ వయస్సు వరకు అందరూ నేత్ర దానానికి అర్హులేనని, ఈ ఆశయాన్ని కుటుంబ వారసత్వంగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేత్ర దాతల సంఖ్య తక్కువ కావడంతో ఒక వ్యక్తి నుంచి సేకరించిన రెండు కార్నియాలను ఇద్దరు అంధులకు అమర్చడం జరుగుతోందని వివరించారు. ఈ కార్నియాలను హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ వారి సిబ్బంది ప్రశాంత్ సేకరించారు.

నేటి నుంచి ఆధార్ నమోదు ప్రక్రియ: కమిషనర్

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో మంగళ వారం ఆధార్ నమోదు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉందన్నారు. ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని తెలిపారు.ఆధార్ స్పెషల్ క్యాంప్స్ టైం షెడ్యూల్‌ను 23నుండి 26వ తేదీ వరకు పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని నిర్దేశించిన ప్రదేశాలలో ఆధార్ నమోదు నిర్వహిస్తామన్నారు. కొత్త ఆర్టీసి బస్టాండ్, ముద్దనూర్ రోడ్, మిని సెక్రటేరియట్, అంబకపల్లి రోడ్‌లో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పులివెందుల: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్ అన్నారు.నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాలలో సోమవారం స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్‌లో వైద్య శిబిరంలో ఐఈసి గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఆయనతో పాటు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్, సూపర్ వైజర్ సతీష్,సీడీఎస్ మేనేజర్ వలి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులు, హెచ్ఐవి, క్షయ, టీబీ లాంటి అంటు రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సుబ్బారెడ్డి, టీబీ, ఐసీటీసీ కౌన్సిలర్‌లు భాగ్యలక్ష్మి, వెంకట సుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్,ఏఎన్ ఎం లు,అంగన్వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,సీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

డైట్ అధ్యాపకుల ఖాళీల భర్తీకి వినతి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలోని డైట్‌లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని ఎస్సిఇఆర్ టి డైరెక్టర్ మార్తాల వెంకట కృష్ణారెడ్డికి డైట్ లెక్చరర్స్ మడితాటి నరసిం హారెడ్డి, వైసి రెడ్డప్పరెడ్డిలు సోమవారం ఉదయం మంగళగిరి లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రాయచోటలోని డైట్‌లో మొత్తం 29 పోస్టులు ఉండగా కేవలం 11 మాత్రమే అధ్యాపకులు ఉన్నారని, 18 అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. అధ్యాపకుల కొరత వలన చాత్రోపాధ్యాయులకు నాణ్యమైన బోధన అందడం లేదన్నారు. వెంటనే అధ్యాపకుల భర్తీకి చర్యలు తీసుకొని చాత్రోపాధ్యాయులకు న్యాయం చేయాలని డైరెక్టర్‌కు విన్నవించారు.

ఆలయాలకు శరన్నవరాత్రుల శోభ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని అంకాలమ్మగుడి, అలాగే బ్రాహ్మణపల్లె గ్రామంలోని మాలేగంగమ్మ ఆలయాలకు శరన్నవరాత్రుల శోభ సంతరించుకుంది. దశరా ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజు అంకాలమ్మ గుడిలో వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్‌రెడ్డి,వైసిపి నాయకులు చంద్రమౌళి, దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో..

పట్టణ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో వెలసిన మలోగంగమ్మ ఆలయంలో మొద టి రోజు సోమవారం అమ్మ వారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు విశేష సంఖ్యలో అమ్మోరిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అసెంబ్లీ సమావేశాల్లోనే మదనపల్లె జిల్లాను ప్రకటించాలి

విశాలాంధ్ర-మదనపల్లె : ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే మదనపల్లె జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు మదనపల్లె ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బాస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి అరునెలల్లోనే మదనపల్లె జిల్లాను ఏర్పాటు చేస్తామని, మదనపల్లెలో జరిగిన "మినీ మహానాడు"లోను, బెంగళూరు బస్టాండ్ వద్ద జరిగిన ఎన్నికల బహిరంగ సభలోనూ ప్రస్తుత సీఎం చంద్రబాబు హామీ ఇవ్వగా, యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరు, మదనపల్లెల్లో జరిగిన సభల్లో మంత్రి లోకేష్ బాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె జిల్లా సాధన సమితి ప్రతినిధులు నీరుగట్టి రమణ, దేగాని రమణ, తెట్టు శ్రీనివాసులు, సొన్నికంటి రెడ్డెప్ప, పెద్దపాలెం రవిశంకర్, తలారి కృష్ణ, బురుజు రెడ్డిప్రసాద్, గూడుపల్లి గంగులప్ప, సయ్యద్ బాషా, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

దొమ్మర కులస్తులను బలిజ కులంలో చేర్చడం సరికాదు

విశాలాంధ్ర-పులివెందుల: దొమ్మర కులస్తులను గిరి బలజలుగా మార్చి బలిజ కులంలో చేర్చడం సరికాదని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు గురుప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి బలిజ సంఘం నాయకులు, పెద్దలతో కలిసి ఆయన ఆర్డీఓ చిన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం దేవర కమిటీ, బలిజ సంఘం సీనియర్ నాయకులు యార్వ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1793 వెంటనే రద్దు చేయాలన్నారు. బలిజ కులస్తులకు చెందిన కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు. నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలు చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు. మాజీ అధ్యక్షుడు సోషాల వీరా, నాయకులు కడియాల లక్ష్మీనారాయణ,. కొంగనపల్లె మురళి, తోటంశెట్టి హరి, సుబ్బరాయుడు, సర్వేశ్వరుడు, సాగర్ బాబు. శ్రీపతి చక్రవర్తి, హరీష్, రామ్మోహన్, అంబకపల్లె బాబు, తదితరులు పాల్గొన్నారు.

గువ్వలచెరువులో డ్రైనేజీ కష్టాలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని గువ్వల చెరువు బస్టాండ్ సమీపంలో మురికి కాలువ రోడ్డుపై రావడంతో చుట్టు పక్కల నివాసమున్న ప్రజలు పల్లెలకు వెళ్లే పల్లెవాసులు రోడ్డుపై వెళ్ళాలన్నా ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి. ఈ కాలవ కొండ ప్రాంతం నుంచి దిగువన ఉన్న చెరువుకు కాలవ రావడంతో ఈ కాలువలో గ్రామంలోని ఇండ్లలోని ఉన్న మురుకనీరు రోడ్డుపై వెళ్తున్న వర్షపు నీరు ఇక్కడ నిల్వ ఉండడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ కాలువ మరమ్మతులు చేయడానికి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ముందుకు రాక పోవడంతో బస్టాండ్‌లో ప్రయాణికులు దుర్వాసనకు తట్టుకోలేని పరిస్థితి ఏర్పడ్డాయి. ఈ గ్రామంలో సుమారు 500 కుటుంబాలు పైగా జీవనం సాగిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కాలువ మరుమతులను చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కోర్టుకు తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-మదనపల్లె : వైసీపీ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై నమోదు అయిన కేసుల్లో విచారణకు సోమవారం టీడీపీ నేతలు హజరయ్యారు. టీడీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వి.సురేంద్ర యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎస్.ఎం ఫర్వీన్ తాజ్, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాటకొండ మధుబాబు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ గత వైసిపి ప్రభుత్వ అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నించి ప్రజల పక్షాన పోరాడినందుకు అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. వీటిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి వైసిపి బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేసి విముక్తి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

క్రీడలతో అల్జీమర్స్ వ్యాధికి చెక్

విశాలాంధ్ర-మదనపల్లె : క్రీడలతో ఆల్జీమర్స్ వ్యాధికి చెక్ పెట్టవచ్చని డాక్టర్ పూల వెంకటరమణ తెలిపారు. సోమ వారం పట్టణంలోని వెలుగు వృద్ధాశ్రమంలో ప్రపంచ అల్జీమర్స్ డేని నిర్వహించారు.పూల వెంకటరమణ మాట్లాడుతూ "అల్జీమర్స్" వ్యాధి నాలుగు దశలలో ఉంటుందన్నారు. ఒక దీర్ఘకాలిక న్యూరో డిజనరేటివ్ వ్యాధి అన్నారు. ఇది నెమ్మదిగా ప్రారంభమై కాలం గడిచే కొద్ది తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. దీని సమస్య తగ్గించు కోవడానికి శారీరకంగా, మానసికంగా ముఖ్యంగా చెస్, క్యారమ్స్ వంటి ఆటలు ఆడటం వలన అల్జీమర్స్ వ్యాధిని కొంతవరకు నివారించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత, వార్డెన్ స్వీటీ, వెలుగు సిబ్బంది వృద్దులు పాల్గొన్నారు.

కబడ్డీ టీం కు ఎంపికైన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్‌లో బి.టెక్ మూడవ సంవత్సరం- సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న పి.ప్రశాంత్, ఎం.సి.ఏ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం. వెంకట సాయి దిలీప్ లు జెయెన్‌టియు యూనివర్శిటీ పురుషుల కబడ్డీ టీంకు, మూడవ సంవత్సరం- ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న పి.ఇంధు మహిళా కబడ్డీ టీంకు ఎంపిక అయినట్లు మిట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఎంపికయిన విద్యార్థులు అక్టోబర్ 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు కర్ణాటక లోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీ,బెల్గావిలో జరగబోయే ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో యూనివర్సిటీ తరుపున ఆడతారన్నారు. ఎంపిక అయిన విద్యార్థిలను యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులువిద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

ప్రతి పంట నమోదు చేసుకోవాలి: ఏవో రమేష్

విశాలాంధ్ర-లింగాల: 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి రమేష్ రైతులను కోరారు. సోమవారం మండలంలో మురారి చింతల రైతు సేవ కేంద్రం పరి ధిలోని మురారిచింతల, గునకనపల్లె, రామ నూతనపల్లె గ్రామలలో జరుగు తున్న ఈ -పంట నమోదు కార్యక్ర మాన్ని ఆయన క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదుచేసుకోవాలన్నారు. పంట నమోదును సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలని నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలనీ సూచించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది షార్ఫుద్దిన్, ఎలీషా, పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దర్గా మాతాజీ

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని నీలకం ఠరావుపేట పంచాయతీ సాయి నగర్‌లో వెలసిన సమర్థ సద్గురు దర్గా మాతాజీ శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా సోమవారం రాజేశ్వరి దేవి అలం కారంలో శ్రీ దుర్గా మాతాజీ ప్రజలకు దర్శనమిచ్చింది. ఉదయం మహాగణపతి పూజ. గంగా పూజ మృత్తిక పూజ. సద్గురు దర్గా స్వామీజీ. సద్గురు దర్గా మాతాజీకి అభిషేకాలు అలంకరాలు మహా మంగళహారతితో ముగించారు. ఈ ఉత్సవాలలోభక్తులు అన్నదానం చేశారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట శ్రీ మత్కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి శాలలో శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రందే నాగ సత్యనారాయణ గుప్త,ఆధ్వర్యంలో దసరా నవరాత్రి మహోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆర్యవైశ్య మహిళలు అమ్మవారి చిత్రపటాన్ని, వెండి కలశంలో పాలు తీసుకొని సంప్రదాయ బద్ధంగా మంగళ వాయిద్యాలతో పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారి శాలలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ సందర్భంగా పంచామృతాభిషేకం, మంగళ హారతులు ఆలయ అర్చకులు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర- సుండుపల్లె: మండల కేంద్రంలోని వైశ్యా బజార్‌లో దసరా ఉత్సవాలలో భాగంగా దేవి శరన్న వరాత్రి అలంకార ఉత్సవాలు సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ గురువారం వరకు 11 రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ దేవీ నవరాత్రుల ఉత్సవాలకు మండలం లోని ఆలయాలు ముస్తాబవుతున్నాయి.ఈనవరాత్రులలో భాగంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు ప్రతి రోజు వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనమివ్వనున్నారు.అలాగే అక్టోబర్ నెల 2వ తేదీ గురువారం విజయదశమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు శమీపూజ వుంటుంది.

శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానంలో చండీయాగం

విశాలాంధ్ర– సూళ్లూరుపేట:శ్రీ చెంగాళమ్మ పరమే శ్వరి దేవస్థానంనందు శరన్నవరాత్రులు సందర్భముగా మొదటి రోజు సహయ కమీషనరు కార్యనిర్వహ ణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ పర్యవేక్షణలో అమ్మవారికి వేద పండితులచే అత్యంత వైభవముగా చండీయాగం నిర్వహించారు. ఉభయకర్తలుగా పి.నాగేశ్వరరావు రాధ దంపతులు విశాఖపట్నం వారు వ్యవహరించారు. దేవస్థానం నందు జరుగు నిత్య అన్నదానానికి బట్టేపాటి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు వారు రూ.50,000/-లు నగదును సహయ కమీషనరు కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ అందజేశారు.

భాష్యం స్కూల్ అనుమతులు రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర–పుంగనూరు: చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మిని సోమవారం రోజున ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మున్నా ఓ బి సి విద్యార్థి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్ కలిసి పుంగనూరు పట్టణంలో ఉన్న భాష్యం స్కూల్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భాష్యం స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు ఆరవ తరగతి చదువుతున్న సాత్విక చిన్నారిపై ఉపాధ్యా యుడు కొట్టడంతో చిన్నారి తలకు భారీ గాయమై వైద్యశాలలో చికిత్స తీసుకున్న విషయం మీకు తెలిసిందే కాబట్టి భాష్యం స్కూలు యాజమాన్యంపై చర్యలు చేపట్టి సాత్విక్ చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు లోకేష్ గిరిధర్ శశి బాలాజీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మృత్యంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహ స్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ళ, పసుపు, కుంకుమ, విభూతి వంటి వాటితోఅభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ నిర్వహించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు

విశాలాంధ్ర–పుంగనూరు: టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు అనేకమంది ప్రజలు వారి వారి సమస్యలను అర్జీల రూపంలో ఆయనకు సమర్పించారు. ఆయన అప్పటికప్పుడే పలు సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించి పలు సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలు నుండి వచ్చే వినతులను జాగ్రత్తగా అధికారులు పెట్టుకుని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర – చంద్రగిరి: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో చంద్రగిరి ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు కె వై రాజా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రైతులకు అధికారులకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా వ్యవహ రిస్తున్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారి సమస్యలు పట్టించుకునే ఓపిక తీరిక ప్రభుత్వానికి లేకుండా పోవడం చాలా దుర్మార్గమైన విషయం అని ఆయన విమర్శించారు. వీఆర్ఏల సమస్యలు చాలా న్యాయ పూరితమైనవని జీతం తెలంగాణలో ఇస్తున్న విధంగా ఇవ్వాలని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎస్ తో కూడిన తగు సదుపాయాలు కల్పించాలని అలాగే నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా రెగ్యులర్ చేయాలని రెవెన్యూ కార్యాలయాలలో జిల్లాలో ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్మెన్ కంప్యూటర్ అసిస్టెంట్ ఆపరేటర్స్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అందులో 70% వీఆర్ఏలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. గత ఏడాది నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏలకు రాత్రులు షిఫ్టులు వేస్తున్నారని దీనిని వెంటనే రద్దు చేయాలని గత ఏడు సంవత్సరాల కాలంగా వీఆర్ఏల జీతాలు పెరగలేదని 10,500/- రూపాయలతో ఎలా కుటుంబాలు గడవాలని ఈ ఏడు సంవత్సరాల కాలంలో విపరీతంగా పెరిగిన ధరలు ఇంటి అద్దెలు స్కూలు ఫీజులు నిత్యావసర వస్తువులు ఎలా జీవనం సాగించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఇన్చార్జి కోటి, శేషాద్రి, రామ్మూర్తి, వరప్రసాద్, పార్వతి, శ్రీదేవి, మధు, బాలసుబ్రమణ్యం, అనిల్ పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారిని కలిసిన టిడిపి నేత

విశాలాంధ్ర– పుంగనూరు: టిడిపి పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు మైనార్టీ యువ నేత సయ్యద్ సుహేల్ భాష టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు విజయవాడలోని ఉన్నత విద్యా మండలి శాఖ ఐఏఎస్ అధికారి భరత్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి పుంగనూరు పట్టణంలో ఉన్న బాయ్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీలో అధ్యాపకులను సమకూర్చాలని అలాగే పట్టణ పరిధిలో ఉర్దూ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

పతాకావిష్కరణతో దసరా ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణలలోని బజారువీధిలో వెలసిన కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం పతావిష్క రణతో దేవీ నవరాత్రుల ఉత్సవాలుప్రారంభమయ్యాయి. ఆల యంలో అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ జూలుగంటి మురళి, లోకేశ్వరరావు, అమృతవల్లి, పాలకమండలి సభ్యులు, మహిళామండలి సభ్యులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీచే శ్రమదాన కార్యక్రమం

విశాలాంధ్ర– శ్రీకాళహస్తి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన పక్షోత్సవాల సంద ర్భంగా శ్రీకాళహస్తిలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం జరిగింది. బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, మాజీ ఉపాధ్యక్షురాలు ఉమా, టీడీపీ నాయకులు రవి, ఉమేష్, బీజేపీ నాయకులు రమేష్ బాబు, సుబ్రహ్మణ్యంరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకుని మృతికి పెద్దిరెడ్డి నివాళులు

విశాలాంధ్ర–పుంగనూరు: వైయస్సార్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విజయభాస్కర్ రెడ్డి చెదల గ్రామంలో ఆదివారం రోజు రాత్రి 11 గంటలకు మృతి చెందడంతో సోమవారం మాజీ మంత్రి పుంగనూరు వైసిపి శాసనసభ్యులుపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విజయ భాస్కర్ రెడ్డి మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబాల సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మరణించడం చాలా బాధాకరమన్నారు. ఆయన లేని లోటు పార్టీకి ఎవరు తీర్చలేరు అన్నారు. చురుకైన పాత్ర పోషిస్తూ ఎప్పటికప్పుడు పార్టీని బలోపేతం చేస్తూ ఉండేవాడు అన్నారు. అలాంటి వ్యక్తి లేకపోవడంతో చాలా బాధపడుతున్నామన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని నేను ప్రత్యేకంగా వారికి భరోసా ఇస్తున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నాన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వివిధ అలంకారాల్లో అమ్మవారు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: విజయదశమి ఉత్సవాలు శ్రీకాళహస్తిలో సోమవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. శ్రీకాళహస్తీశ్వరా లయంలోని జ్ఞాన ప్రసూనాంబ సన్నిధి వద్ద బొమ్మల కొలువు ఏర్పాటయింది. ఉత్సవ మూర్తికి శ్రీశైల పుత్రి అలంకారం చేశారు. పట్టణంలోని కనకదుర్గమ్మకు ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. మహిళలు భారీ సంఖ్యలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. పానగల్ లోని గంగమ్మ ఆలయంలో బాలాత్రిపుర సుందరి అలంకారం జరిగింది. ముత్యాలమ్మ గుడి వీధిలోని ఏడు గంగమ్మల మూర్తికి శ్రీశైల పుత్రిక అలంకారం చేశారు. పట్టణంలోని పొన్నాలమ్మ, శీతలాంబ, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయాలలో వివిధ అలంకరణలు చేశారు.

దశావతారాలు.. ఆధ్యాత్మికతకు ప్రతిరూపాలు

- దసరా ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: అమ్మవారి దశావతారాలు ఆధ్యాత్మికతకు ప్రతిరూపాలుగా నిలుస్తాయి. పది రోజులపాటు అమ్మవారు వివిధ దేవతామూర్తుల అలంకారంతో భక్తులకు దర్శనమిస్తారు. ప్రతీ ఒక్క రూపానికి ప్రత్యేకమైన భావార్థం ఉంది. వాటిని ఒక్కొక్కటి చొప్పున అర్థం ఇలా ఉంది: బాల త్రిపుర సుందరీ దేవి చిన్న బాలిక రూపంలో త్రిపుర సుందరి దర్శనమిస్తారు. ఇది పవిత్రత, నిర్దోషిత్వం, సౌందర్యం, దైవకృపకు సంకేతం. అలాగే మీనాక్షి దేవి మధురైలో ప్రసిద్ధి పొందిన దేవి. "మీనాక్షి" అంటే చేపలవంటి కళ్లతో ఉన్నది. శక్తి, కరుణ, ధర్మరక్షణకు ప్రతీక. అర్ధనారీశ్వరీ దేవి అర్థం శివశక్తుల ఏకరూపం. శివుడు అర్ధం, శక్తి అర్ధం కలిసిన దైవరూపం. ఇది పురుష%-%స్త్రీ తత్త్వాల సమానత్వం, సమతౌల్యం సూచిస్తుంది. వనవిహారిణీ దేవి అమ్మవారు ప్రకృతితో ఏకరూపమై, వనాలలో విహరిస్తూ సకల జీవరాశులకు రక్షణనిచ్చే రూపం. ప్రకృతి మాతకు ప్రతీక. గాయత్రీ దేవి రుగ్వేదంలోని మహామంత్ర స్వరూపిణి. గాయత్రీ మంత్రాన్ని రూపాంతరం చేసుకున్న దేవి. జ్ఞానప్రసాదం, ఆధ్యాత్మిక చైతన్యం, ముక్తికి సంకేతం. అన్నపూర్ణాదేవి ఆహార ప్రదాత్రి, అన్నదాత. అన్నపూర్ణాదేవి అంటే ఆకలితో ఉన్నవారిని కాపాడి తృప్తి కలిగించే తల్లి. సంపూర్ణత, పోషణకు ప్రతీక. వారాహి దేవి అమ్మవారు వరాహావతారంలో వచ్చిన శక్తి రూపం. చెడు శక్తుల నుండి రక్షణ, ధర్మ పరిరక్షణకు ప్రతీక. శక్తి, రౌద్ర స్వభావం కలిగిన దైవం. సరస్వతీ దేవి విద్య, జ్ఞానం, కళల దేవత. వీణా, పుస్తకంతో దర్శనమిచ్చే ఆమె విద్యాధనాన్ని ప్రసాదిస్తుంది. మహిషాసురమర్దినిజి దుర్గా దేవి రూపంలో మహిషాసురుని సంహరించిన శక్తి. ఇది చెడు మీద మంచి, అధర్మంపై ధర్మ విజయానికి ప్రతీక. విజయలక్ష్మి దేవి అష్టలక్ష్ములలో ఒకరు. విజయాలను ప్రసాదించే దేవి. విజయలక్ష్మి అనుగ్రహం ఉంటే అన్ని కార్యాలు సఫలమవుతాయి. మొత్తానికి, ఈ పది అలంకారాలు అమ్మవారి జ్ఞానం, శక్తి, కరుణ, ధర్మరక్షణ, సంపూర్ణత, విజయసాధన వంటి తత్త్వాలను సూచిస్తున్నాయి.

రాత్రివేళలోనైనా ఇసుక ఆపండి: గ్రామస్తులు

విశాలాంధ్ర-వీరబల్లి: ఇకనైనా కూడా రాత్రి వేళల్లో ఇసుక ఆపండి సార్ అంటూ గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు. వీరబల్లి మాండవ్య నదిలో ఇసుక అక్రమ రవాణా రాత్రి పగలు లెక్కచేయకుండా రాయవోటి నుండి పది ట్రాక్టర్లు వీరబల్లికి వచ్చి ఇసుక తీసుకువెళుతున్నారు. ఈ ట్రాక్టర్లు మెయిన్ బజార్లో కుండ వెళ్ళక తప్పదు ఈ శబ్దాలకు రాత్రి వేళల్లో నిద్ర లేదంట్టు గ్రామస్తులు వాపోతున్నారు సంబంధిత అధికారులు ఇప్పటికైనా రాత్రివేళలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా పగలు పూట మాత్రమే ఇసుక తీసుకువెళ్తే బాగుంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

సంక్షిప్త వార్తలు

సంయుక్త పోరాటంతోనే ర్యాగింగ్ నియంత్రణ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజం మొత్తం సంయుక్తంగా పోరాడితేనే ర్యాగింగ్, గంజాయి, సైబర్ నేరాలు తదితర వ్యసనాలను నియంత్రించగలమని ఎస్ఐ లక్ష్మిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాజంపేట ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే అధ్వర్యంలో సోమవారం అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు రహస్య సమాచారం అందించి సహకరించాలని విద్యార్థులను కోరారు. లోన్‌యాప్‌లు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు.

బాలా త్రిపుర సుందరిగా దుర్గమ్మ తల్లి

విశాలాంధ్ర-గాలివీడు: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని గుండ్లచెరువు గ్రామం పసలవాండ్లపల్లెలో వెలసిన దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా వేడుకలను సోమవారం ఘనంగా ప్రారం భించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారిని భక్తిశ్రద్ధ లతో పూజించిన వారికి శత్రు భయాన్ని పోగొట్టి, ధనధాన్యాన్ని, ఆయుష్షును వృద్ధి చేస్తుందని, ఆరోగ్య బలాన్ని ఇస్తుందని పండితులు పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ప్రజలకు సకల విజయాలు కలగాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం బత్యాల భవన్ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దీవెనలతో ప్రజలకు సకల విజయాలు కలగాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు,రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు సతీమణి షర్మిల భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. విశ్వేశ్వరనాయుడు అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, శోడిశెట్టి భాస్కర్, చెన్నంశెట్టి బాలయ్య, సుగవాసి మల్లిఖార్జున, పంద్రా మణి పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు పోషకాహారం

- పరిశీలిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రిషన్ ఆహారంపై గర్భవతులు బాలింతలకు శారీరక మానసిక బిడ్డలకు ఎదుగుదల బాగుండాలని చిన్నపిల్లల మూడు సంవత్సరాల ఆరు సంవత్సరాలు చిన్నారులకు బాలింతలకు గర్భిణి మహిళలకు పోషక ఆహారంపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమంలో భాగంగా పలుగురోళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద న్యూట్రిషన్ ఆహారంపై గర్భవతులు బాలింతలకు శారీరక మానసిక బిడ్డలకు పోషకాహారం పెరుగుతుందని ఏర్పాట్లు అంగన్వాడి ప్రాజెక్ట్, అధికారుల ఆదేశాల మేరకు, అంగన్వాడి సూపర్వైజర్, ప్రత్యూష ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ మేరకు బ్రహ్మంగారిమఠం మండల అధికారులు వైద్యాధికారులతో పాటు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి వైద్య అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి అంగన్వాడి కేంద్రాలలో బిడ్డలు పెరుగుదల కొరకు మంచి పోషకాహారం ఆహారాలు అందించడం అంగన్వాడి కేంద్రాల్లో మూడు సంవత్సరాల చిన్నారుల నుండి ఆరు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి బిడ్డలు పెరిగే విధంగా న్యూట్రిషన్ ఫుడ్‌ను అందించడం గర్భవతులు బాలింతలు సంపూర్ణ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించిన పోషకాహారం కల్పించుతుందని తల్లిదండ్రులు కూడా బిడ్డల తల్లిదండ్రులు ఎదుగుదలపై ప్రత్యేక చూపించాలని పంపించానని వారు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం వద్దనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సిబ్బంది అక్కడికి వచ్చి పిల్లలేక ఆరోగ్యం మహిళల యొక్క ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా చొరవ చూపిస్తున్నారని అంగన్వాడి సిబ్బందికి వైద్య అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సెలవుల కాలమండి ఇల్లు జాగ్రత్తండి

- ఊర్లకు వెళ్లే సమాచారం ఇస్తే నిఘా
- సీఐ విశ్వనాథరెడ్డి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: దసరా సెలవులు వచ్చాయి. ఉద్యోగ, ఉపాధి, వ్యాపార కుటుంబ అవసరాల కోసం ఎర్రగుంట్ల ప్రాంతంలో నివసిస్తున్న వారు ఇళ్లకు తాళాలు వేసి సొంత ఊర్లకు వెళుతున్నారు. ఇప్పటికే ఊర్లకు వెళ్లే సందడి మొదలైంది. చాలా గృహాలు కొన్ని రోజులపాటు ఖాళీగా మారుతాయి. ఇటువంటి సమయంలో ఇంట్లో ఎవరూ ఉండరనే ధీమాతో దొంగలు చెలరేగే అవకాశం ఉంది. ఊర్లకు వెళ్లాలనుకునే వారు కొన్ని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఎర్రగుం ట్ల సీఐ విశ్వనాథరెడ్డి చెబుతున్నారు. తమ పూర్తి వివరాలతో సమాచారం ఇస్తే రాత్రి సమయాల్లో గస్తీ పెంచుతామని, తాళాలు వేసిన గృహాలపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. విలువైన ఆభర ణాలు, వస్తువులు ఇంట్లో ఉంచకపోవడం ఉత్తమమని సీఐ సూచించారు.

శ్రీదీక్ష బంధన దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దేవి

విశాలాంధ్ర-రాజంపేట: శ్రీ మత్స్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు శ్రీ దీక్ష బంధన దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ మత్స్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో సోమవారం నుండి అక్టోబర్ మూడవ తేదీ వర కు శరన్నవ రాత్ర మహోత్సవాలు జరుగు తాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రందే నాగ సత్యనారాయణ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా అత్యంత వైభవంగా నిర్వహించే దసరా నవరాత్రి వేడుకలు ఈ ఏడాది కూడ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధ లలో కొనసాగు తున్నాయన్నారు. అదేవిధంగా ప్రతిరోజు సుప్రభాతం, అభిషేకము, కలశస్థాపన, నవగ్రహా రాధన, దుర్గా సప్తశతి పారాయణము, మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం,అలాగే ప్రతి రోజు సాయంత్రం విశేష అలంకారంతో ప్రాకారోత్సవం కొనసాగు తున్నాయి. పెద్ద ఎత్తున భక్తాదులు అమ్మవారిని దర్శించు కోవడం జరుగుతుంది. ఆర్య వైశ్యుల కుల దైవం ఈ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా మహోత్సవాలు శోభాయ మానంగా కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. ఆర్య వైశ్యుల అనుబంధ సంఘాల సంయుక్త సహకారంతో వేడుకలు కన్నుల పండుగగా సాగుతున్నాయని, ఈ ఉత్సవాల్లో భాగంగా భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందిస్తూ అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చర్యలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కడప నగరపాలక సంస్థ కమీషనర్,. మనోజ్ రెడ్డి, ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదా గిరి రమేష్ లు అన్నారు. సోమవారం నగర పరిశీలన లో భాగంగా నార్త్, ఈస్ట్ జోన్ నందు సంద ర్శించారు. ఈ సందర్భంగా 30వ డివిజన్ నందు సందర్శించారు, డివిజన్ నందు ఉన్న చెత్త కుప్పలు సకాలం లో తొలగించాలని అలాగే భాధ్యత రహితంగా ఉన్న కమర్షియల్ షాప్ ఓనర్స్ కి ఫైన్ విధించాలని సంబంధిత అధికారి మునిసిపల్ ఆరోగ్య శాఖ, సానిటరీ ఇన్స్పెక్టర్ లకి ఆదేశాలు జారీచేసారు. 25వ డివిజన్ నందు ఆకుల వీధి ని సందర్శించారు. క్లాప్ వెహికల్ ప్రతీ ఇంటి నుండి తప్పనిసరిగా చెత్తను సేకరించాలని, వెహికిల్ పూర్తిగా నిండేదాకా చెత్తను సేకరించాలని అలాగే పూర్తి సౌండ్ తో వెళ్లాలని వెహికల్ ఇంచార్జ్ లకి ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నందు ఉన్న అన్నా క్యాంటీన్ నందు తనిఖీ చేసారు, ప్రజలకి అందించే భోజనంలో ఎలాంటి లోటు ఉండకూడదు అని అలాగే పరిసరాలను క్లీన్‌గా ఉంచుకోవాలని అధికారులకి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం చారు. సంబంధిత శానిటరీ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అకౌంటెంట్స్ జాగ్రత్తగా అకౌంట్స్ నిర్వహించాలి

విశాలాంధ్ర-కడప: కడప నగరంలోని సమగ్ర శిక్ష ఆఫీసు నందు కడప జిల్లాలో కేజీబీవీలలు మరియు మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న అకౌంటెంట్స్‌కి సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజులు, జి సి డి ఓ దార్ల రూత్ ఆరోగ్య మేరి జనరల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏపీసీ నిత్యానంద రాజులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో అకౌంట్ రిజిస్టర్స్ సక్రమంగా నిర్వహిస్తూ అకౌంట్స్ పారదర్శకంగా నిర్వహించాలని తెలియజేశారు. గ్రోసరీస్ బ్రాండ్ ఐటమ్స్ మాత్రమే ఉపయోగిస్తూ వేస్టేజ్ జరగకుండా సక్రమంగా పిల్లలకు అందే విధంగా పర్యవేక్షించవలసిన బాధ్యత అకౌంటెంట్స్ దే అని అన్నారు. వెజిటేబుల్స్,ఆకుకూరలు ఫ్రెష్ గా నాణ్యతతో కూడినటువంటివి వినియోగించాలని అన్నారు. ఆయా పాఠశాలలో ఎదురవుతున్నటువంటి సమస్యలకు పరిష్కారాలను కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఆఫీసు నుండి అకౌంటెంట్స్ ఆఫీసర్ సలీం, అకౌంటెంట్ తిరుపతి రెడ్డి సెక్టోరియల్ అధికారి రమణమూర్తి , ఆఫీస్ సిబ్బంది అనూష, గోపి తదితరులు పాల్గొన్నారు.